రాము: దొంగల బయం కాదండి – దొరలబయమే. కూలి రవంత పెంచండని అడుగుతుండామని దొరలు, కళ్లోళ్లు మండిపడి పోతుండారు. ఆళ్ళనుకుంటే ఎంతపనన్నా శేయిస్తారు! పక్కూర్లో పాకలు కాల్పించేసారు గదండీ!

వెంక: దౌర్భాగ్యులు! – ఆ పాపంతూన్న దౌర్భాగ్యుడెవడు. వాడికి కడుపు సిందిస్తుందే!

రాము: లేపండి! ఆ పూరిపాకల్లో ఆడిపెళ్ళాం మంచంమీద పడుండాది. మందూ మాకూ లేదు. ఇంకాస్సేపట్లో సస్తాదేమో తత్త్వాలు ఇనిపిస్తుండాయి దానికి!

వెంక: పాపం చచ్చిపోయినా స్వర్గానికి పోతుందేమోనని ఏడవాలికదూ వాడికి! కళ్ళనీళ్ళు కారుస్తూ పాడుతున్నాను!

రాము: ఇంతకూ తమరెవరు బాబూ! సోములోర్లా!

వెంక: అవును. సత్యం ఇక్కడికొస్తుందా ఇప్పుడు?

రాము: వస్తుంది! అయితే తమరు సత్యం గారి కోసం గడుపు రా[illegible]!

వెంక: సత్యం రాత్రిళ్ళు ఇక్కడే పడుకుంటాడా?

రాము: అవునండీ. ఆయనకేరే పాకుంది. అదిగో శిన్నదీపం కనిపిస్తుంది కదే అదేనండి. తమరెళ్లి ఆడ కూకోవచ్చండి ఆయనొచ్చేదాకా! రాండిబాబు సూపిస్తాం!

వెంక: అక్కర్లేదులే! ఆ సత్యాన్ని మీరెక్కడ సెందుకు వుండనిస్తున్నారు?

సుబ్బ : మా కెవరికీ చెప్పుడు లేదులేవోయ్ అంత ఇదిగా అరవటానికి !

చెవి : ముకం కడుక్కుంటున్నారండి.

రాము : వెధవ చెవిటి ముండమోపి ! (అంటూ లోనికి వెళ్ళాడు)

చెవి : (రామయ్య యింటిలోపలికి వెళ్ళాడో లేదో చూచి సుబ్బన్నను సమీపించి) సోమీ !

సుబ్బ : ఆఁ—

చెవి : అయితే సత్తెంగారిని జైల్లో వేశారంట నిజమేనా ?

సుబ్బ : ఆఁ—

చెవి : ఎందుకండి ? అర్ధరాత్రి ఏళ ఎల్లి పట్టుకొచ్చారంటనే- ఏం చేశారసి ?

సుబ్బ : ఏమో ! నాకేం తెలుసు ?

చెవి : ఏందో అన్యాయకాలం! అన్ని అగసాట్లు మా మీందుగనే నడిచి పోతున్నాయి !

సుబ్బ : ఒరే ! మీ వాళ్ళంతా ఇదిచేశార్రా నమ్మ్మ !

చెవి : అట్టాగా సోమీ ! మా వాడు నాకో శెప్పనన్నా శెప్పలేదే ?

సుబ్బ : నువ్వూ - నువ్వూ చేస్తావట్రా ?

చెవి : నలుగురితోపాటు నారాయణకద సోమీ !

సుబ్బ : ఆఁ హాఁ ! ముసలి పీనుగనుకూడా వుసికొల్టి పెట్టారే !

[ వెంకటాద్రి వచ్చాడు ]

రాము: మోహన్! బాబూ!... దౌర్భాగ్యుడా! వెళ్ళు! డాక్టరును తీసుకు రారా! వెళ్ళు! ఇటు వెళ్ళు దొడ్డి దారిని! (మోహన్‌ను Table మీంద పడుకోబెట్టాడు) చూశారా! ఈ రౌడీమూక దౌర్జన్యం!...పసిబిడ్డను కొట్టటానికి ఎట్లా చేతులాడాయో!

ఆనం: రామయ్యగారూ! Circle కు కబురు చేయండి.

రాము: సుబ్బన్నా! వెళ్ళి Circle కో ఆనందయ్య రమ్మంటున్నారని చెప్పు. వెళ్ళు...త్వరగా ఇటు దొడ్డిదారిని! (మోహన్‌ను లోపలికి తీసుకెళ్ళాడు)

ఆనం: ......(ఇటూ అటూ పచార్లు చేస్తున్నాడు)

రాము: (మళ్ళా వచ్చాడు) నా బిడ్డను దెబ్బతగిలించిన మీరు వాళ్ళమీంద సీరియస్ చర్య తీసుకోవాలి. ఏదో అజ్ఞానులు. వాళ్ళ పాపాన వాళ్ళుపోతారు. అయితే! పోలీసులకు కూడా ఏదో మంచిమాటలు గురించి వాళ్ళ గొడవమని చెప్పండి. వాళ్ళప్పుడు లాఠీచార్జి చేసినా, తుపాకులు పెట్టి కాల్చినా వచ్చేదేముంది, పోనీ మూర్ఖులు!

ఆనం: మోహన్ ఎక్కడ వుంచారు?

రాము: లోపలే పడుకుని వున్నాడు. ఎప్పుడు వెళ్ళినా వెళ్ళాడు— బయట ఏదో ఊరేగింపు జరుగుతూందని. నాకు మాత్రం ఏం తెలుసు, ఇంత జరుగుతుందని, వాణ్ణి జాగ్రత్త పెట్టటానికి!

ఆనం: ...............

